సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 9 జూన్ 2024 పేజీలు 9

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా

# ముందుకు వెళ్తాం

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల తీర్పును గౌరవించి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం క్రిష్ణారావు పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలోని కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, వివిధ విభాగాల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ వారీగా అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తూ రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత చేరువయ్యేలా ముందుకు సాగాలని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ అధికారుల దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషిచేద్దామని తెలిపారు. వర్షాకాలం మొదలుకానున్నందున ప్రతీఒక్కరు ఆయా డివిజన్ల పరిధిలోని బస్తీలు, కాలనీలు, అపార్టుమెంట్ల వద్ద వర్షపు నీరు నిలువ ఉండకుండా ముందస్తుగా అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రజల ఆదరణ ఎల్లప్పుడూ బీఆర్ఎస్ పార్టీకి లభించిందని, అయితే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు జాతీయ పార్టీలవైపు మొగ్గు చూపారని ఈ సందర్భంగా కార్పొరేటర్లు అభిప్రాయపడ్డారు. ప్రజలకు మరింత చేరువవడం ద్వారా రాబోయే రోజుల్లో మంచి ఫలితాలను సాధించేదిశగా కృషిచేస్తామని కార్పొరేటర్లు, డివిజన్లయి బీఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో నియోజకవర్గం కో ఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దం నర్సింహయాదవ్, ఆవులరవీంద్రరెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, మందాడి శ్రీనివాస రావు, శ్రీహరి, మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ సంస్థల అధ్యక్షులు, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకు

# ప్రభుత్వం కృషి చేస్తుంది

### ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : జాతీయ 47వ త్రోబాల్ ఛాంపియన్ షిప్ 2024 చివరి రోజు పోటీలకు ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , ఫైనాన్స్ కమిషన్ బోర్డు మెంబెర్ సుధీర్ రెడ్డి , రోడ్స్ అండ్ ట్రాన్స్ పోర్ట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి , జాతీయ త్రోబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రామన్ సాహ్ని, తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆర్గనైజింగ్ చైర్మన్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యం శ్రీరంగం హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఫైనల్స్ లో విజయం సాధించిన విజేతలకు పసిడి, రజత, కాంస్య పథకాలను అందచేశారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ ఆటల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించి లక్ష్యం దిశగా ముందుకు సాగాలని సూచించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృ్ఎషి చేస్తుందని అన్నారు. దేశంలోని 26 రాష్టాలకు సంబంధించిన త్రోబాల్ క్రీడాకారులను వెలికితీసి వారి ప్రతిభను గుర్తించేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీస్ నారాయణ రెడ్డి, గజ్జి భాస్కర్, ధాన్యం రాజశేఖర్ రెడ్డి, ఎస్పీ వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి, చిలుక మధుసూదన్ రెడ్డి జనరల్ సెక్రటరీ కృ్ఎష్ణ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రవి కుమార్, ఉపాధ్యక్షులు కృ్ఎష్ణ రాజపుత్, చిత్ర షినోయ్, శ్వేతా రెడ్డి, కోశాధికారి జమీల్, కోచ్ లు, జాతీయ రిఫరీ బోర్డు క్రీడాకారులు పాల్గొన్నారు.

## తుమార్ చెరువు ఆక్రమణ, తూము కాలువల

# ఆక్రమణలపై కదం తొక్కిన కాంగ్రెస్ నాయకులు



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి మున్సిపాలిటీలోని దూలపల్లి గ్రామంలో తుమార్ చెరువు ఆక్రమణ, తూము కాలువల ఆక్రమణ గురించి దూలపల్లి గ్రామస్తులు సంప్రదించగా శనివారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలు కలిసి పరిశీలించి వెంటనే అక్రమ కట్టడాలను కూల్చివేయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ

మిగతా 3లో

## కల్యాణలక్ష్మి షాదీ ముబారక్

# చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్:జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ యూసఫ్ గూడా కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బండారి రాజ్ కుమార్ పటేల్ తో కలిసి యూసఫ్ గూడా డివిజన్ లోని వెంకటగిరి చౌరస్తాలో వెంకటగిరి, శ్రీకృ్ఎష్ణ నగర్ బి మరియు సి బ్లాక్ లకు చెందిన 13 మందికి ఒక్కొక్కరికి 100116/-రూపాయలు మొత్తం రూ 1,301,508/- విలువైన కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు... ఈ కార్యక్రమంలో.... షేక్ పేట్ మండల్ అధికారులు ధీరజ్, భీమ్ సింగ్, డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముదిరాజ్,డివిజన్ ప్రధాన కార్యదర్శి ఐలపాక నర్సింగ్ దాస్, డివిజన్ స్థాయి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కైసర్ జహాన్, గీతా గౌడ్, మాధవి, అమ్మాజీ, అరుణ, అశోక, ప్రసన్న, నాగరాజు, బొట్టు రవి, చిన్న, శరత్, నవీన్ పటేల్, ప్రశాంత్, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో గోరక్షా చట్టాలను అమలు చేయాలంటూ సి.ఎం. రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేసిన గో సంరక్షకులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విశ్వ హిందూ పరిషత్ గోరక్షా విభాగం ఆధ్వర్యంలో క్షేత్ర గో సేవా ప్రముఖ్ ఆకుతోట రామారావు,విశ్వ హిందూ పరిషత్ దక్షిణ భారత గో రక్షా ప్రముఖ్ టి. యాదగిరిరావు,అఖిల భారత గో సేవా ఫౌండేషన్ అధ్యక్షులు బాలకృష్ణ గురుస్వామి,లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,ప్రాంత గోరక్ష ప్రముఖ్ వెంకన్న, జి. రమేష్, మల్లేష్‌గౌడ్,కాసా శ్రీనివాస్,శ్రీకాంత్, శ్యామ్,శ్రీరామ్‌రెడ్డిల ప్రతినిధి బృందంకల్సి ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి నివాసానికివెళ్ళి రాష్ట్రంలో గో సంరక్షణ చట్టాలను కచ్చితంగా అములుచేసేందుకు తగిన చొరవ తీసుకోవాలని సి.ఎం. రేవంత్‌రెడ్డినికల్సి వినతిపత్రం అందజేశారు. బక్రీద్ పండుగ పేరుతో జంట నగరంతోపాటు శివారు ప్రాంతాల్లో విచ్చలవిడిగా గోవులను వధిస్తున్నారని,గోవులను వధించకుండ సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు. గో ఆధారిత వ్యవసాయం, పంచగవ్య చికిత్సలు మొదలైన వాటిమీద ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి,అక్రమణలోనున్న గోచర భూములను విడిపించాలని వారు సి.ఎం.కు విన్నవించారు.



కాప్రా,మేజర్ న్యూస్.. మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోనీ కృష్ణనగర్ కాలనీలో తాగునీరు, డ్రైనేజీ, ఇతర స్థానిక సమస్యలను శనివారం కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ పర్యటించి తెలుసుకున్నారు. . అనంతరం కాలనీవాసులు లేవనెత్తిన సమస్యలపై సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ మున్సిపల్ సిబ్బందికి, జలమండలి శాఖకు సమన్వయం చేస్తూ, కాలనీల సమస్యల దృాఎష్ట్యా పూర్తి సహకారం కాలనీవాసులకు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మహ్మద్ క్యాప్ మార్ట్‌లో రెయిన్‌కోట్,,,జాకెట్స్ ఎక్స్‌పో

### ఆకర్షణీయమైన డిజైన్లలో కస్టమర్లకు కనువిందు



చార్మినార్, మేజర్ న్యూస్: సీజన్ ల వారీగా దుస్తులు, బ్యాగ్స్ వంటి వాటిని పరిచేయం చేసే మహ్మద్ క్యాప్ మార్ట్ తాజాగా అకర్షణీయమైన రెయిన్ కోట్ లను తీసుకొచ్చింది. వర్షాకాలం కోసం రెయిన్కోట్,,,జాకెట్స్ ఎక్స్పో నిర్వహిస్తోంది. హైదరాబాద్ పాతబస్తీ మదీనా సర్కిల్లోనున్న మహ్మద్ క్యాప్ మార్ట్ వర్షాకాలం కోసం రెయిన్కోట్ , జాకెట్స్ ఎక్స్పోను శనివారంనాడు ప్రారంభించింది. వురుషుల కోసం 150 రకాల రంగులు, డిజైన్లతో శతాబ్దవు పాత షోరూమ్లో అన్ని వయసుల వారికి విస్తృాఎత శ్రేణి రెయిన్కోట్, జాకెట్లు అందుబాటులో ఉన్నాయని, 250 నుంచి ప్రారంభమయ్యే బ్రాండెడ్ రెయిన్కోట్ ధరల శ్రేణిలో లభిస్తుందని మహ్మద్ క్యాప్ మార్ట్ స్టోర్ మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ ఇలియాస్ బుఖారీ తెలిపారు. రూ. 250 నుంచి ప్రారంభమై రూ. 1200 వరకు ధరలలో ఆకర్షణీయమైన రెయిన్ కోట్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొందించిన రెయిన్ కోట్స్ ఉన్నాయని ఆయన తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టి.డి.పి.కూటమి భారీ విజయం సాధించడంపట్ల సంబరాలు జరుపుకున్న సి.ఆర్. స్వరూపరాణి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైకో జగన్ పాలనకు అంతం పలికి,ప్రజాస్వామ్యానికి పట్టంకట్టి,టి.డి.పి. కూటమికి భారీ మెజారిటీని కట్టబెట్టిన తెలుగు జాతి ప్రజలకు,కొన్ని మీడియా ఛానళ్ళకు,పత్రికల యాజమాన్యానికి,కొన్ని యూ ట్యూబ్ ఛానళ్ళకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు టి.డి.పి. గ్రేటర్ హైదరాబాద్ మహిళా విభాగం సీనియర్ నాయకురాలు సి.ఆర్. స్వరూపారాణి హర్షం వ్యక్తం చేశారు. విజయనగర్‌కాలనీలోని తన కార్యాలయంలో ఆమె ప్రత్యేకంగా కేక్‌ను కట్‌చేసి, అందరికి తినిపించి,టి.డి.పి.కూటమి తరపున విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వరూపారాణి మాట్లాడుతూ ఐదేళ్ళ రావణాసుడి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లకల్లోలం అయిందని, సైకో జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు,టి.డి.పి.కూటమి నేతలు,కార్యకర్తలు పడరాని కష్టాలు పడ్డారని,వారిని మానసికంగా,శారీరకంగా వేధింపులకు గురిచేసిన వై.ఎస్. జగన్ నియంత పాలనకు రాష్ట్ర ప్రజలు అంతంచేసి, టి.డి.పి.కూటమికి పట్టంకట్టారని ఇది, అసలు సిసలైన ప్రజా విజయమని ఆమె పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన సి.ఎం.గా నారా చంద్రబాబునాయుడు పదవీ బాధ్యతలు స్వీకరించి, రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతారని ఆమె చెప్పారు.

## ఆల్వాల్ డివిజన్ బండ బస్తీ సమస్యలను అడిగి తెలుసుకున్న కార్పొరేటర్



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ 134 ఆల్వాల్ డివిజన్ బండబస్తి లో కార్పొరేటర్ చింతల విజయం శాంతి శ్రీనివాస్ రెడ్డి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా బస్తి వాసులు వారు ఎదురుకుంటున్న సమస్యలను ఆమె కు తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ అస్తవస్తంగా ఉన్నదని, త్రాగునిటీ సమస్యకూడా ఉందని తెలిపారు. స్పందించిన కార్పొరేటర్ సమస్యలను గమనించామని, సమస్యల ను పరిష్కరించేందుకు మెట్రో వాటర్ లైన్, జి హెచ్ ఎమ్ సి., అధికారులకు తెలిపి, అందరి సహకారంతో వీలైనంత తొందరగా సమస్యలను పరిష్కరిస్తామని, డివిజన్ ను అన్ని విధాల అభివృాఎద్ధి పరచి చూపుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి. ఆర్. ఎస్. నాయకులు మల్లేష్ గౌడ్, అరుణ్ కుమార్, బస్తీ వాసులు భిక్షపతి, జయంతి, విజయలక్ష్మి, శోభా, లలిత, శ్రీలత, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలతో ఉరకలెత్తుతున్న నారాయణ




హైదరాబాద్ మేజర్ న్యూస్ : గత ఎడాది నారాయణ పాఠశాలలో పదో తరగతిలో అత్యధికంగా మార్కులతో ఉత్తర్ణత శాతం సాధించినందుకు గాను, మరియు ఎన్ సి సి లో బహుమతి సాధించినందుకు గాను, 2023-24 వచ్చిన ఫలితాలతో సంవత్సరం మెరుగైన పనితీరుతో అందరు ఉత్సాహం తో పనిచేసి మరింత అభివృాఎద్ధి పథం వైపు నడవాలని కోరుతూ, ఈ సంవత్సరం అత్యుత్తను . ప్రతిభ పాటవాలను కనపరచిన వారందరిని, ఆర్. కె. పురం లో డీజీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం హేమాంబర్ , ప్రిన్సిపల్ అనిల్ కుమార్ ,మనోహర్ , రవీందర్ర్, బాల పరమేశ్వర్ , రవీ ప్రసాద్ , 10. తరగతి ఇన్లార్జ్ ముంతాజ్ మేడమ్ , శివరంజని , సమన్వయకర్తలు అబ్బిగ్ రఫిక్ , మనోహర్ ఇతర పాఠశాలల ప్రిన్సిపల్స్ లు 10 వ తరగతిలో ప్రతిభను కనపరిచిన విద్యార్థులను బహుమతులతో అభినందిస్తూ సత్కరించారు.

## ఆల్వాల్‌లో వీవీఆర్ గ్రూప్ రామ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 22మందికి ఓన్షన్‌లు వర్తింపు






ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ 135, డివిజన్ కొత్త బస్తి భూలక్ష్మి దేవాలయ ప్రాంగాణంలో శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వీ. వీ. గ్రూప్, రమ్మని చారిటబుల్ ట్రస్ట్ వారు మాట్లాడుతూ ఈ 22మందికి ప్రతి నెల 500రూపాయల చొప్పున 6నెలలు ఇస్తామని, ఇప్పటివరకు 130మందికి అందజేశామని నిర్వాహకులు తెలుప్పారు. వైయోవృాఎద్దులు, వికలాంగులు, వితంతువులను ఎంపిక చేసి వారిని ఉడతాభక్తిగా ఆదుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్, చంద్ర శేఖర్, ఎస్. కె. అప్సర్ నిర్వాహకులు వెన్నమనేని వెంకటేశ్వర్ రావు, రజిత, మైనం పల్లి, అంజలి యాదవ్, అనన్య, శకుంతల నాయుడు, బొబ్బిలి సురేందర్ రెడ్డి, సంపత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన యోగా గురువు హర్ష ఆనంద్-స్వామి కమలేష్ మహరాజ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఏన్నికల్లో భారత ప్రధాని నరేంద్ర మోడి ఆధ్వర్యంలో ఎన్.డి.ఏ.కూటమి పూర్తి స్థాయిలో మెజారిటీని సాధించిన నేపథ్యంలో నూతనంగా ఏర్పడుతున్న కేంద్ర ప్రభుత్వం గోమాతను రాష్ట్ర మాతగా గుర్తించేందుకుగాను శనివారం యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మి నర్సింహ్మస్వామి దేవాలయంలో యోగా గురువు హర్ష ఆనంద్ మహరాజ్, అఖిల భారత హిందూ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు స్వామి కమలేష్ మహరాజ్, లవ్ ఫర్ కౌ పౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్,ట్రస్టీ రిధేష్ జాగిర్దార్‌లు ప్రత్యేకంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడు రామోజీరావు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :అక్షర యోధుడి మరణం కలచి వేస్తున్నది అని కూకట్ పల్లి నియోజకవర్గం శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. మీడియా దిగ్గజం రామోజీరావు పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడు రామోజీరావు అని అన్నారు. తెలుగు రాష్ట్రాలలో సినీ, మీడియా రంగంలో ఎంతోమందికి ఆయన ఆదర్శం అని అన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన రామోజీ రావు కఠోర సాధనతో ఎన్నో అద్భుతాలు సృష్టించారని అని అన్నారు.. ఆయన లేనిలోటు సమాజానికి తీరనిది అని పేర్కొన్నారు.

## మార్కెట్లోకి మాన్షన్‌హౌస్ గ్రీన్ యాపిల్ ఫ్లేవర్డ్ బ్రాందీ విడుదల చేసిన తిలక్‌నగర్ ఇండస్ట్రీస్




హైదరాబాద్, మేజర్ న్యూస్: తిలక్ నగర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (టీఐ), ప్రముఖ భారతీయ విదేశీ మద్యం తయారీదారు (ఐఎంఎఫ్ఎల్), సోమవారం తన ఫ్లాండీ (ప్రీమియం ఫ్లేవర్ బ్రాందీ) కింద కొత్త ఫ్లేవర్ను తీసుకొచ్చినట్టు ప్రకటించింది. మాన్షన్ హౌస్ ఫ్లాండీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో సరికొత్త గ్రీన్ యాపిల్ ఫ్లేవర్‌లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా తిలక్‌నగర్ ఇండస్ట్రీస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ అమిత్ దహనుకర్ మాట్లాడుతూ మా మాన్షన్ హౌస్ ప్రీమియం ఫ్లేవర్డ్ బ్రాందీ ఒక కేటగిరీ- ఫస్ట్ ఆవిష్కరణ. 2023 ఆర్థిక సంవత్సరంలో దీనిని తీసుకొచ్చినప్పటి మార్కెట్‌లలో మంచి ఆదరణ పొందింది. సంబంధిత రాష్ట్రాల్లో మాన్షన్ హౌస్ బ్రాందీ అమ్మకాలు భారీగా పెరిగాయి. సరికొత్త గ్రీన్ యాపిల్ ఫ్లేవర్‌ను విడుదల చేయడం ఫ్లాండీ బలమైన పనితీరుకు నిదర్శనం. మా ప్రాంతీయ స్థాపనను పటిష్టం చేస్తూ మా ప్రీమియం బ్రాందీ పోర్ట్‌ఫోలియోను మరింత మెరుగుపరచాలనే ప్రణాళికలకు అనుగుణంగానే 2023లో దీనిని ప్రారంభించాం"అని ఆయన వివరించారు. రాష్ట్రంలో టీఐ తన ఫ్లాండీ శ్రేణికి చాలా ప్రోత్సాహకరమైన ప్రతిస్పందనను పొందింది. 2024 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణాలో నాలుగో అతిపెద్ద ఐఎంఎఫ్ఎల్ ప్లేయర్, మూడో -అతిపెద్ద ఐఎంఎఫ్ఎల్ ప్రెస్టీజ్ %ఊ% అబోవ్ (పీ అండ్ ఏ) ప్లేయర్‌గా అవతరించడానికి కంపెనీకి సహాయపడింది. ప్రీమియం బ్రాందీ తయారీలో భారతదేశపు అతిపెద్ద తయారీదారులలో ఒకటైన తిలక్‌నగర్ ఇండస్ట్రీస్, ఇంతకు ముందు ఆరెంజ్, చెర్రీ పీచ్ ఫ్లేవర్‌లలో మాన్షన్ హౌస్ ఫ్లాండీ శ్రేణిని విడుదల చేసింది. తెలంగాణ ప్రముఖ ఐఎంఎఫ్ఎల్మార్కెట్‌లలో ఒకటి భారతదేశంలోని

మొదటిస్థానంలో తిలక్నగర్ ఇండస్ట్రీస్

తిలక్‌నగర్ ఇండస్ట్రీస్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అహ్మద్ రహిమ్‌తూలా మాట్లాడుతూ, "మేం భారతదేశంలో ప్రీమియం ఫ్లేవర్ బ్రాందీ విభాగంలో మొదటి స్థానంలో ఉన్నాం. దీనికి తోడు, ఫ్లేవర్డ్ డ్రింక్స్‌కు పెరిగిన డిమాండ్ ప్రధానమైన కాక్‌టెయిల్ కల్చర్ ట్రెండ్ తిలక్‌నగర్ ఇండస్ట్రీస్‌కు మార్కెట్‌లలో పోటీతత్వ ప్రయోజనాన్ని అందిస్తుంది. మాన్షన్ హౌస్ ఫ్లాండీ కొత్త గ్రీన్ యాపిల్ వేరియంట్ వినియోగదారుల అనుభవాన్ని మెరుగుపరచడానికి వృద్ధిని పెంచడానికి అవకాశాలు ఉన్నాయి" అని ఆయన వివరించారు. మాన్షన్ హౌస్ ఫ్లాండీ శ్రేణి సహజ పండ్ల రుచుల ప్రత్యేకమైన మిశ్రమాన్ని కలిగి ఉంది. తాజా ఆఫర్ స్వీట్ గ్రీన్ యాపిల్ ఎసెన్స్‌తో నిండి ఉంది. ఇది ఓకీ అండర్‌టోన్‌ల సూక్ష్మమైన రిచ్‌నెస్‌తో సంపూర్ణంగా ఉంటుంది. ఇది వినియోగదారులకు నిజంగా అద్భుత అనుభవాన్ని అందిస్తుంది.

## అక్షర యోధుడు రామోజీరావు మరణం బాధాకరం

### సంతాపం తెలిపిన అర్చక ఉద్యోగ జేఏసీ నేతలు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రముఖ పారిశ్రామికవేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత, రామోజీ ఫిలిం సిటీ అధినేత చెరుకూరి రామోజీరావు తీవ్ర అనారోగ్యంతో మృతి చెందడం తెలుగు ప్రజలందరికీ బాధాకరమని అర్చక ఉద్యోగ జేఏసీ నేతలు అన్నారు. ఈ మేరకు శనివారం వారు పత్రిక ప్రకటనలో అక్షర యోధుడు రామోజీరావు మృతి పట్ల సంతాపం తెలిపారు. తాను మరణించడం చాలా బాధాకరమని, లక్షలాదిమంది నిరుద్యోగులను జర్నలిస్టులుగా తన సంస్థల ద్వారా తీర్చిదిద్దాడని కొనియాడారు. సమాజంలోని అనేక రుగ్మతలు తొలగించడానికి అవిశ్రాంతంగా కృషి చేసిన గొప్ప త్యాగశీలి అని కొనియాడారు. అటువంటి మహానుభావుడు మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చక ఉద్యోగ జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, కన్వీనర్ పరాశరం రవీంద్ర చారి, అర్చక ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు కాండూరి కృష్ణమాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ అగ్నిహోత్ర చంద్రశేఖర శర్మ, అర్చక అధ్యక్షులు చింతపట్ల బద్రీనాథ్ చార్యులు, గ్రేటర్ అధ్యక్షులు బండారి జగదీష్, సభ్యులు గట్టు శ్రీనివాసాచార్యులు ,చక్రధర్, సురేష్ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతికి సారస్వత పరిషత్తు సంతాపం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఈనాడు ద్వారా తెలుగు పత్రికాభాషను ఆధునీకరించడంలో రామోజీరావు చేసిన కృషి విప్లవాత్మకమైందని తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య అన్నారు. కొత్త పదాలను సృష్టించడంలో రామోజీరావు ఒక దిక్సూచిగా, మార్గదర్శిగా వ్యవహరించారని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచీకరణ నేపథ్యంలో తెలుగు భాషకు ముప్పు లాంటి వాతావరణం ఏర్పడినా ఆ ప్రభావం వ్యవహారిక తెలుగు భాష పై ముఖ్యంగా పత్రికా భాష పై పడకుండా ఈనాడు అడ్డుపడిందని పేర్కొన్నారు. ప్రతి ఆంగ్ల పదానికి తెలుగు సమానార్థకం సృష్టించే విషయంలో రామోజీరావు ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈనాడు నిబద్ధతతో కృషి సాగించిందని వారు వివరించారు. పత్రికా భాష ఏకరూపత సాధించడంలో కూడా రామోజీ నేతృత్వంలోని ఈనాడు అనితర సాధ్యమైన విజయం సాధించిందని వివరించారు. ఆయన లేని లోటు పత్రికా రంగానికి తీరదని అన్నారు.

## మాజీ ఎంఎల్ఏ., ఆకుల రాజేందర్ జన్మదిన సందర్భంగా ప్రత్యేకపూజలు



ఆల్వాల్, మేజర్ న్యూస్ : మాలకాజ్గిరి మాజీ ఎం. ఎల్. ఏ., ఆకుల రాజేందర్ ముదిరాజ్ జన్మదిన సందర్భంగా ఆల్వాల్ లోని శ్రీ బాలాజీ వెంకటేశ్వరా స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు అసలాయా పూజారులు ఆశీర్వచనాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఆలయ సిబ్బంది నర్సయ్య, నరేష్, సురేందర్ రెడ్డి, నర్సిహ్మ గౌడ్లక్ష్మణ్ గౌడ్, సురేందర్ రెడ్డి ల ఆయనను ఘనంగా సత్కరించారు. ఆకుల రాజేందర్ గౌడ్ ప్రతి సంవత్సరం మృాఎగాశిరా కార్తెను పురస్కరించుకొని స్వామి వారిని దర్శించుకొని పూజాలు నిర్వహించడం అన్వాయితీగా వస్తున్నాడని తెలిపారు.



కాప్రా,మేజర్ న్యూస్.. చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆదేశాల మేరకు కుషాయిగూడ లోని కల్లు కాంపౌండ్ పక్కన ఉన్న డ్రైనేజ్ పైప్ లైన్ ను చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రాబోయే వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని డ్రైనేజీ డ్రైనేజీలపై మూతలు పకడ్బందీగా ఉండేలా చర్యలు చేపట్టేలా చేయాలని జిహెచ్ఎంసి కార్పొరేటర్ శ్రీదేవి ఆదేశించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బత్తుల శ్రీకాంత్ యాదవ్,క్రాంతి,చరణ్,సాకేత్ గౌడ్ తదతరులు పాల్గొన్నారు

## ఆసక్తి కలిగించేలా జస్ప్రీత్ బుమ్రా, సూర్య కుమార్ యాదవ్‌ల సోషల్ మీడియా పోస్టులు




హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారత క్రికెట్ స్టార్లు జస్ప్రీత్ బుమ్రా, సూర్య కుమార్ యాదవ్ సోషల్ మీడియా పోస్టులు ఆసక్తికరంగా మారాయి. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానుల్లో ఉత్కంఠత పెంచేలా ఓ ప్రైవేట్ సంస్థ త్వరలో తీసుకురానున్న నూతన టీవీసీ ముందస్తు ప్రచారంలో భాగంగా వీరు ఈ పోస్టులు చేసినట్టు తెలుస్తోంది. వీరు చేసిన ఆసక్తికరమైన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లను చూసి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు పలు ఊహాగానాలతో సామాజిక మాధ్యమాలలో తీవ్రమైన చర్చ చేస్తున్నారు. ఈ డైనమిక్ ద్వయం తమ సోషల్ మీడియా ఖాతా లలో చేసిన పోస్ట్‌లలో చేసిన కామెంట్లు అందరినీ చర్చలలో మునిగేలా చేశాయి.

ఎవరికి వారు తమదైన విశ్లేషణ లు చేసేలా పురికొల్పాయి.

బుమ్రా నేను టాస్‌కు సిద్ధంగా ఉన్నాను అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా,

సూర్య కుమార్ యాదవ్ మాత్రం సూపర్ ఎక్సైటెడ్ టాస్ కోసం ఎదురు చూస్తున్నాను అని చెప్పారు.

ఈ పోస్టు అనేక సిద్ధాంతాలను తీసుకువచ్చాయి అనేక ప్రశ్నలను లేవనెత్తాయి. ఈ అనుభవజ్ఞులైన క్రికెటర్లు ఏమి సూచిస్తున్నారు?

వారి ఆసక్తికరమైన పోస్ట్‌ల తర్వాత, ఇతర ప్రముఖ వ్యక్తులు దేవిషా శెట్టి (సూర్య కుమార్ యాదవ్ భార్య) సంజనా గణేశన్ (జస్ప్రీత్ బుమ్రా భార్య ఇండియన్ స్పోర్ట్స్ జర్నలిస్ట్, క్రికెట్ మ్యాచ్‌ల యాంకర్ (బ్రాడ్‌కాస్టర్) కూడా ఇలాంటి సందేశాలను పంచుకున్నారు. ఊహాగానాలు మరింతగా పెంచేశారు.

ఇంటర్‌నెట్ ఇప్పుడు ఊహాగానాలతో నిండి పోయింది. ప్రత్యేక టాస్లో పాల్గొనడం ? బుమ్రా, యాదవ్‌లు బహుశా ఒక ప్రత్యేకమైన ఈవెంట్‌లో జరిగే వేడుకలో జరిగే టాస్‌లో పాల్గొనబోతున్నారా? వ్యూహాత్మక ప్రాముఖ్యత ఏమైనా ఉందా ? భారత లైనప్‌లో ఇద్దరు ఆటగాళ్లు కీలకం కావడంతో, ఈ ఉత్సాహం ముందుగా అనుకున్న వ్యూహాన్ని సూచిస్తుందా లేదా టాస్తో ముడిపడి ఉన్న ముఖ్యమైన నిర్ణయాన్ని సూచిస్తుందా?




ఈ పోస్ట్‌లు ఉత్సుకతను పెంచడమే కాకుండా క్రికెట్ ప్రేమికులలో విపరీతమైన ఆసక్తిని కూడా సృష్టించాయి. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు చర్చలు, అంచనాలు, క్రూరమైన సిద్ధాంతాలతో నిండిపోయాయి. బిగ్ మ్యాచ్‌కు సిద్ధమవుతున్న వేళ , ఏ ఆశ్చర్యకరమైన సంఘటనలు ఏమి జరుగుతాయో చూడటానికి అందరి కళ్ళు టాస్‌పైనే ఉన్నాయి. ఇది క్రికెట్ చరిత్రలో గేమ్‌ను మార్చే క్షణం అవుతుందా? అనేది, ఈ పోస్టుల వెనక పూర్తి వివరాలు తెలియడానికి మరికొన్ని రోజులు వేచి చూడాల్సి ఉంది.

## రామోజీ మృతి పట్ల లోక్‌దళ్ సంతాపం

అంబర్‌పేట మేజర్‌న్యూస్ ప్రముఖ మీడియా నిపుణులు, రామోజీ గ్రూప్ ఛైర్మన్ రామోజీ రావు(87) మృతి పట్ల తెలంగాణ లోక్‌దళ్ రాష్ట్ర అధ్యక్షులు పుళ్లూరి వెంకట రాజేశ్వర్ రావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటు రామోజీ కుంటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ఈ క్రమంలో . పత్రికా, టీవీ, సినిమా రంగాల్లో రామోజీ సేవలతో ఎంతో మందికి ఉపాధి లభించిందని గుర్తు చేశారు. దీంతోపాటు రామోజీ శ్రమ, తపన, నిబద్ధత, క్రమ శిక్షణ కల్గిన మంచి వ్యక్తి అని పేర్కొన్నారు. తెలుగు మీడియా, వినోద ప్రపంచంలో ఆయన చెరగని ముద్ర వేశారని గుర్తు చేశారు. ఈ క్లిష్ట సమయంలో ఆయన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు నా హృదయపూర్వక సానుభూతి తెలుపుతున్నట్లు పుళ్లూరి వెంకట రాజేశ్వర్ రావు ప్రకటించారు.

### తుమార్ చెరువు ఆక్రమణ, తూము కాలువల

## ఆక్రమణలపై కదం తొక్కిన కాంగ్రెస్ నాయకులు

**మొదటి పేజి తరువాయి :**గత పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనేక చెరువులు, కుంటలను నామరూపాలు లేకుండా చేసి ఎన్నో కాలనీలను నీట మునిగేలా చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రజాపాలనలో నేడు ప్రతి చెరువును, కుంటను కాపాడి ప్రజలకు వరద ముంపు లేకుండా చూస్తూ భూగర్భ వనరులను కాపాడే బాధ్యత తీసుకుంటుందని స్పష్టం చేశారు. చెరువులు కుంటలను కబ్జాలు చేసేవారు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, జిమ్మి దేవేందర్, దూలపల్లి కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్, పిఏసిఎస్ ఛైర్మన్ నరేందర్ రాజు, పిఏసిఎస్ డైరెక్టర్ దప్పు నరేందర్, దూలపల్లి గ్రామ స్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నిద్రమత్తులో విద్యాశాఖ అధికారులు

- టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్
- పేరుకే విద్యాశాఖ ప్రకటనలు
- యధావిధిగా ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యా వ్యాపారం



హైదరాబాద్ ,మేజర్ న్యూస్ ప్రతినిధి: రాష్ట్ర విద్యాశాఖ అధికారులు నిద్రమత్తులో ఉన్నారని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ పేర్కొన్నారు. జీ ఓ నంబర్1 ను పూర్తిగా విస్మరించి ,ప్రైవేటు ,కార్పొరేట్ పాఠశాలలు ధనార్జనే ధ్యేయంగా డి.ఎఫ్.ఆర్.సి అనుమతి లేకుండానే ఇష్టానుసారం గా ఫీజులు లక్షల్లో పెంచి విద్యార్థులను విద్యార్థులు తల్లిదండ్రుల ఇబ్బంది పెడుతున్నారని టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం టిఎన్ఎస్ఎఫ్ ముఖ్య నాయకులు సమావేశంలో పర్లపల్లి రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలల ఫీజు దోపిడిని అరికట్టడంలో విద్యాశాఖ అధికారులు పూర్తి వైఫల్యం చెందారని ధ్వజమెత్తారు. ప్రైవేటు విద్యాసంస్థలు అనుమతులు లేకుండా ఇష్టానుసార ంగా ఐఐటి ఫౌండేషన్, ఇంటర్నేషనల్, ఈ టెక్నో పేర్లతో ప్రచారాలు నిర్వహిస్తూ, విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తూ లక్షల్లో ఆర్థిక దోపిడికి గురి చేస్తున్నారని దీని మీద విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం వారు నిద్రమత్తులో ఉన్నారా..? లోపాయికారీ ఒప్పందమా అని మండిపడ్డారు. ప్రకటనలకే పరిమితమైన విద్యాశాఖ అధికారులు అనేక ప్రైవేటు,కార్పొరేట్ విద్యాసంస్థలు యధేచ్ఛగా పాఠ్యపుస్తకాలు, డ్రెస్ మెటీరియల్, అమ్ముతున్న పాఠశాల విద్యాశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించకుండా పరోక్షం గా వారికి సహకరించే విధంగా వ్యవహరిస్తున్నా రని తెలిపారు. సిబిఎస్ఈ అఫ్లిలేషన్ ఒక చోట చూపించి, దానికి అనుబంధంగా అనేక బ్రాంచులు ఏర్పాటు చేస్తున్నారని అధికారుల దృష్టికి వచ్చిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..? అని ప్రశ్నించారు. ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయకపోవడంతో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ మరియు డొనేషన్ల పేరుతో లక్షల్లో ఫీజులువసూలు చేస్తున్న విద్యాశాఖ అధికారులు ఎందుకుపట్టించుకోవడం లేదని దీనిపైన వెంటనే ఉన్నత అధికారులు స్పందించాలి, ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు..అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి,ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు పెట్టిన భర్తీ చేయాలని, మరియు పూర్తిస్థాయిలో జిల్లా విద్యాశాఖ అధికారులను మండల విద్యాశాఖ అధికారులు నియమించాలని లేనిపక్షంలో టీఎన్ఎస్ఎఫ్ తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షుడు మోతే రాజిరెడ్డి, పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు నందల శివచంద్ర ప్రసాద్,ఎస్సీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు సదానందం, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు రాజకుమార్, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి గణేష్, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు అమరేందర్, మురళీధర్, వినయ్, శివ తదితరులు పాల్గొన్నారు

# కొంపల్లిలో దర్పన్ ఫర్నిషింగ్స్ స్టోర్ నంబర్ 9 ప్రారంభం




హైదరాబాద్, మేజర్ న్యూస్; అర్బన్‌ఫర్నిషింగ్స్, ఇంటి అలంకరణలో చక్కదనం, నాణ్యతకు పర్యాయపదంగా పేరుగాంచిన పేరు, కొంపల్లిలో తన 9వ స్టోర్‌ను ఘనంగా ప్రారంభించింది. దర్పన్ నెట్‌వర్క్‌కు ఈ తాజా చేరిక ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది, జంట నగరాల్లో దాని ఉనికిని మరింత పటిష్టం చేస్తుంది. లాంచ్ ఈవెంట్‌లో హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల నుండి ప్రసిద్ధి చెందిన కొంతమంది ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్లు పాల్గొన్నారు, ఇది ప్రొఫెషనల్ కమ్యూనిటీలో దర్పన్‌కు ఉన్న అపారమైన నమ్మకం, అభిమానాన్ని ప్రతిబింబిస్తుంది. గృహోపకరణాల పరిష్కారాల లో అత్యుత్తమమైన వాటిని కోరుకునే డిజైన్ నిపుణుల కోసం ఇష్టపడే భాగస్వామిగా దర్పన్ యొక్క ఖ్యాతిని వారి ఉనికి నొక్కి చెబుతుంది. కొంపల్లిలోని శక్తివంతమైన ప్రాంతంలో నెలకొని ఉన్న ఈ కొత్త స్టోర్ ఆ ప్రాంతంలోని కొత్త ఇంటి యజమానులకు అసమానమైన సౌలభ్యం, ప్రయోజనాలను అందిస్తుంది. దర్పన్ ఫర్నిషింగ్స్ ఇంటి స్టైలింగ్ అనుభవాన్ని మెరుగుపరచడానికి కట్టుబడి ఉంది, సమగ్రమైన సేవలను, ఉత్పత్తుల యొక్క అద్భుతమైన సేకరణను అందిస్తుంది. కొంపల్లి స్టోర్‌లో సరికొత్త కర్టెన్ ఫ్యాబ్రిక్స్, సోఫా ఫ్యాబ్రిక్‌లు, వాల్‌పేపర్లు, బ్లైండ్‌లు మరియు వివిధ రకాల బెడ్, బాత్ ఎసెన్షియల్‌లు ఉన్నాయి, ప్రతి కస్టమర్ అవసరాలు నాణ్యత, స్టైల్‌తో అత్యున్నత ప్రమాణాలతో తీర్చబడుతున్నాయని నిర్ధారిస్తుంది. 20 సంవత్సరాల పాటు గర్వించదగిన వారసత్వం తో, దర్పన్ ఫర్నిషింగ్స్ 2.5 లక్షల మంది గృహయజమానుల నమ్మకాన్ని సంపాదించుకుంది. శ్రేష్ఠత, కస్టమర్ సంతృప్తి కోసం బ్రాండ్ యొక్క అంకితభావం దాని విజయానికి మూలస్తంభంగా ఉంది. దాని కొనసాగుతున్న మిషన్‌లో భాగంగా, దర్పన్ దాని అసాధారణమైన ఉత్పత్తులు మరియు సేవలను కస్టమర్‌లకు మరింత చేరువ చేస్తూ దాని పరిధిని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కొంపల్లిలో మా 9వ స్టోర్‌ను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది అని దర్పన్ ఫర్నిషింగ్స్ వ్యవస్థాపకుడు సులేమాన్ హిరానీ అన్నారు. ఈ విస్తరణ ప్రీమియం గృహోపకరణాలను ఎక్కువ మందికి అందుబాటులోకి తీసుకురావాలనే మా నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. కొంపల్లి నివాసితులకు ఇంటి స్టైలింగ్, ఫర్నిషింగ్ సొల్యూషన్స్‌లో అత్యుత్తమమైన వాటిని అందించడానికి మేము సంతోషిస్తున్నామని తెలిపారు.

# తెలుగు జర్నలిజాన్ని మలుపు తిప్పిన మహోన్నత వ్యక్తి రామోజీరావు

**- రామోజీ మరణం పత్రికా రంగానికి తీరని లోటు - స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపత్రికా రంగానికి కొత్త ఒరవడి నేర్పిన రామోజీరావు మరణం పత్రికా లోకానికి తీరని లోటని స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్ అన్నారు. తెలుగు జర్నలిజాన్ని మలుపు తిప్పిన ఘనత రామోజీరావుకు దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. అడుగు పెట్టిన ప్రతి రంగంలో చెరగని ముద్ర వేసుకున్న మహా మనిషి రామోజీరావు ప్రజా హితం కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి అని కొనియాడారు. జీవితంలో ఆటు పోట్లు సమర్థవంతంగా ఎదుర్కొన్న అవిశ్రాంత పోరాట యోధుడు, అపర తెలుగు చాణుక్యుడు, కల్లోల సాగర తీరాన తన వ్యాపారాన్ని ఆరంభించి దిన దిన ప్రవర్ధ మానంగా అంచెలు అంచెలుగా ఎదిగి హస్తినలో ప్రముఖ స్థానాన్ని సంపాదించి అనేక సంస్థలు స్థాపించి వేల మందికి ఉపాధి కల్పించిన ప్రధాత రామోజీరావు ఎంతో మందికి ఆదర్శ ప్రాయుడన్నారు. తన జీవితంలో రాజీ పడని రామోజీరావు లేని లోటు ఎవరూ పూడ్చ లేనిదన్నారు. రామోజీరావు మరణ వార్త తనకు దిగ్భ్రాంతిని కలిగించిందని, ప్రపంచం లోని ప్రఖ్యాత యూనివర్శిటీలకు ధీటుగా రామోజీ ఫిలిం సిటీని నిర్మించడం ద్వారా భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అన్నారు. రామోజీరావు స్మృతి పట్ల సంజయ్‌కుమార్ శ్రద్ధాంజలి ఘటిస్తు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. పత్రికా రంగానికి, యువ జర్నలిస్టులకు రామోజీరావు మర్గదర్శకుడు అని ఆయన పేర్కొన్నారు.

## మీడియాను విప్లవాత్మకంగా మార్చిన దార్శనికుడు రామోజీరావు

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అక్షర యోధుడి మరణం కలచి వేస్తున్నది అని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు.మీడియా దిగ్గజం రామోజీరావు పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో సినీ, మీడియా రంగంలో ఎంతోమందికి ఆయన ఆదర్శం అని అన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన రామోజీ రావు కఠోర సాధనతో ఎన్నో అద్భుతాలు సృష్టించారని అని అన్నారు.. ఆయన లేని లోటు సమాజానికి తీరనిది అని పేర్కొన్నారు.

## పద్మ భూషణ్ రామోజీరావుకు అశ్రు నివాళులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్,: ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావు (88) ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకులు సి హెచ్ వి రామారావు ఆధ్వర్యంలో కూకట్ పల్లి వివేకానంద నగర్ ప్రాంతంలోని వివేకానంద విగ్రహం ముందు రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆకాంక్ష ఫౌండేషన్ చైర్మన్ రామారావు, సీనియర్ జర్నలిస్ట్ ఎర్ర యాకన్న, కూకట్ పల్లి స్థానికులు నరసింహ, ప్రేమ్ కుమార్, సురేష్, మని, భూమయ్య, భాషా, రమేష్, విలేకరులు అనిల్ కుమార్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి

**- కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్**



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: హస్తినాపురం డివిజన్ పరిధిలోనీ అగ్రికల్చర్ కాలనీ నుండి జయ కృష్ణ ఎంక్లేవ్ వరకు నిర్మిస్తున్న వర్షపు నీటి కాలువ పనులను శనివారం కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ పరిశీలించారు.నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి ,జితేందర్ రెడ్డి, సుబ్బారావు, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. కాప్రా డివిజన్‌ఎల్లారెడ్డి గూడ డాబా గార్డెన్ ను శని వారం కార్పొరేటర్ శివమణి సందర్శించారు. ఈ సందర్భంగా కాలనీలోనే డ్రైనేజ్, రోడ్లు, పార్కులు, కావాలని కార్పొరేటర్ గారి దృష్టికి కాలనీ వాసులు తీసుక రాగా వాటిని పరిశీలించి తొందరలోనే పరిష్కరిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# పేదల గోడు పట్టని బీజేపీకు భేషరతుగా మద్దతు ఉపసంహరించుకోవాలి




**- అఖిల భారత తంజీమ్ - ఏ - ఇన్సాఫ్ నేతల డిమాండ్**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :దేశ ప్రజల ప్రయోజనాలు, సమగ్ర అభివృద్ధి, భవిషత్తు కోసం టిడిపి మరియు జెడియు పార్టీలు బీజేపీ ఎన్డీయే కూటమికి తక్షణమే తమ మద్దతు ఉపసంహరించుకొవలని అఖిల భారత తంజీమ్ – ఏ – ఇన్సాఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మునీర్ పటేల్, ఉపాధ్యక్షులు ఎండి. అహ్మద్ ఖాన్ లు డిమాండ్ చేసారు. గత పది ఏళ్లలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి, ప్రజా స్వామ్యాన్ని ఖూని చేసి, లౌకిక సమాజాన్ని విచ్ఛిన్నం చేసి దేశం యొక్క ప్రతిష్టను దిగజార్చిన విషయం చంద్ర బాబు నాయుడు, నితీష్ కుమార్ లకు తెలియదా అని వారు ప్రశ్నించారు. తంజీమ్ – ఏ – ఇన్సాఫ్ గ్రేటర్ హైదరాబాద్ సమితి ప్రధాన కార్యదర్శి ఎండి. ఖాసీం, రాష్ట్ర నాయకులు ఎండి. మజారుద్దీన్, ఎండి.యూసుఫ్, ఎండి.చాంద్ పాషా, ఎండి.సమీర్ ఖాన్ లాతోకలసి బషీర్బాగ్, దేశోద్ధారక భవన్ లో శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో మునీర్ పటేల్, ఎండి. అహ్మద్ ఖాన్ లు మాట్లాడారు. ముందుగా ఎండి. అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ... 'అప్ కీ బార్ చార్ సౌ పార్' అనే తప్పుడు సందేశాన్ని ప్రజల్లోకి పంపినా, దేశ ప్రజల విశ్వాసం పొందాక బీజేపీ 240 సీట్లకు తగ్గించబడి, మెజారిటీ మార్కు 272 చేరుకోలేకపోయిందని తెలిపారు. ప్రజా వ్యతరేక విధానాలు, తీవ్ర ఆందోళన కలిగించే నిర్ణయాలు, హిందూ – ముస్లిం మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ది పొందేందుకు ప్రయత్నించిన మోదీ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర ఆగ్రహంతోనే మెజారిటీ మార్కు లేకుండా చేసారని చెప్పారు.ఇప్పుడు చావు తప్పి కన్నులొట్ట పోయినట్లుగా సీట్లు సాధించిందని అన్నారు. హిందూ ధర్మం పేరుతో కులాల మధ్య మతాల మధ్య అసమానతలు సృష్టిస్తూ రాజకీయంగా లబ్ధి పొందాలనే బీజేపీ కుటిల ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టారని తెలిపారు. టిడిపి మరియు జెడియు పార్టీలు బీజేపీ కి మద్దతు ఇవ్వకుండా తప్పుకుంటే దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని మునీర్ పటేల్ పేర్కొన్నారు. ఎండి. అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ... మసీద్, మందిర్ వివాదాలు కాదు లౌకికవాదం ఉండాలని భారత ఓటర్లు మంచి తీర్పు ఇచ్చి బీజేపీ కు బుద్ధి చెప్పారని అన్నారు. మోడీ చరిష్మా తగ్గిందని, యూపీలో బిజెపి బొక్క బోర్లా పడడం ఇందుకు నిదర్శనం అన్నారు. మోడీకి ఇద్దరు ముగ్గురు మిత్రులు ఆదాని, అంబానీల సంక్షేమ ముఖ్యం తప్ప పేదల గోడు పట్టదని అన్నారు. దేశ ప్రధాని స్థాయిని దిగజార్చి ఓట్లు పొందేందుకు మోదీ ప్రజలను రెచ్చగొట్టడం, విభిన్న మతాల ప్రజల మధ్యలో అగ్నిరాజేయడాన్ని ప్రజలు గమనించి మెజారిటీ రాకుండా చేసారని తెలిపారు. గత పది ఏళ్లలో ఎన్నడూలేనంత నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, అభివృద్ధి పుర్తిగా కుంటుపడిందని అయన మండిపడ్డారు. బీజేపీ ఎన్డీయే కూటమికి ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, బీహార్ సీఎం నితీష్ కుమార్ లు తమ మద్దతు ఉపసంహరించుకోవాలని కోరారు.రాజ్యాంగ ప్రజాస్వామ్య, లౌకికవాద రక్షణకై ఇండియా కూటమికే మద్దతు తెలిపి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు పాటుపడాలని ఎండి. అహ్మద్ ఖాన్ విజ్ఞప్తి చేసారు.

# జీవితానికి ఆవల పరుచుకున్న కవిత్వం..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :వీ.రాఘవ సాహితీ విమర్శకుడు.శైలజా మిత్ర కవయిత్రి రాసిన తాజా కవిత్వం పై స్పందన ఇలా....జన్మించడమే కవిత్వమా? కవిత్వం రాయమంటే ప్రపంచాన్ని మూడో కంటితో చూస్తూ నాలుగో డైమన్షన్ ను కనిపెట్టడమే. పంచేంద్రియాల కమ్యూనికేషన్ పై పట్టుతో వ్యవహరించడమే. శైలజామిత్ర కవిత్వం మాటను దృశ్యంగా మారుస్తుంది. కన్నీటి ఉప్పదనం అక్షరానికి అంటించి మనసుకు జీవితం రుచి చూపించ గలదు. వస్తువు మీద ఎంత శ్రద్ధపెడతారో భాషా శిల్పంపై కూడా అదే భాద్యత వహించి కవిత రాయగల దమ్ము ఆమెకు వుంది. ఆమె తాజాగా రాసిన 'జన్మించడమే కవిత్వం' కవితా సంపుటిలోని ప్రతి కవిత వాన వెలిసాక మెరిసే వెన్నెల సముద్రమే.ఈ సంపుటి లో కవితలు అన్ని చదవాల్సిందే ...కవిత్వానికి నిర్వచనంలా పేలే స్టెన్ గన్లు ఎన్నెన్నో వున్నాయి. విప్లవ కవిత్వం , ప్రతీకాత్మక కవిత్వం, విషాద కవిత్వం ,అన్ని రకాల కవిత్వాలు ఈ రచయిత్రి రచనలో కనిపిస్తాయి. తనకి తానూ అర్ధమయ్యే లోత్కైన తాత్వికతలో దాగిన ఒంటరి సంధ్యలు మనని కాల్చేస్తాయి. జీవితాన్ని కొన్నిసార్లు ఐన సరికొత్త పేజీల చూడగల సృజనాత్మకత ఈ కవయిత్రి సొంతం. జన్మించడమే కవిత్వం ఎలా అవుతుందో చెప్పిన దార్శనికత ఆమెకు మాత్రమే సొంతం.''అమ్మకు నాకు పెద్ద తేడాలేదు'' కవిత అత్యద్భుతం. ఎంత కొత్త యుద్ధమున ఎలా పాతదో చెప్పిన కవిత మనిషి నైజాన్ని బట్టవిప్పి చూపిన జీవిత సత్యం. వంటరితనపు సమూహంలో కెవ్వుమని ఏడ్చే శబ్దాన్ని సృష్టికి సంకేతంగా చెప్పే గొప్ప కవిత 'నల్లరంగు శిశువు'. 'కంచిపట్టు కన్నీళ్లు' ఈ దశాబ్దపు ఫెమినిస్టు కవిత అనిపించింది. శత పత్ర వదనం పై రాసిన ఊడలమ్రి చరిత్రలాటి కవిత 'వేళ్ళాడే వేయిపడగలు' కవిత మరో నిప్పులవర్షం...ఆత్మాశ్రయ అస్తిత్వ వేదన తో కదంతొక్కే కవితా విన్యాసం ఆమె సొంతం అనిపిస్తుంది. ఆమె ఒక కవిత సముద్రం అనిపిస్తుంది. ప్రతి కవిత ఆమె అంత రంగ సునామిగా కదిపివేస్తుంది కుదిపివేస్తుంది. కవిత వైరుధ్యం , శాబ్దిక వైవిధ్యం , ఆత్మిక ,చైతన్యం ఆమె రచన శైలికి ప్రాణం ప్రణవం అనిపిస్తాయి. నదిగా ఉండటంలో ని నెమ్మదిని గర్హించిన సజీవ ప్రవాహం ఆమె... 'వాస్తవానికి ముందు, ఇదే కదా జీవితం అనిపించే ఒకానొక సంవేదన పొడవైన నిజాన్ని చాటుతూ నువ్వేలా అంత దూరం నడిచావని ప్రశ్నిస్తాయి ఆమె రచనల్లో....

ఇనుపచెట్టు కింద కింద ఏమిలేనితనాన్ని ఉనికిగా భావిస్తు ఏముంది అక్కడ అంటూ సాగించే వెతుకులాట లో ఒక ఆశయగీతంలా వుంది....ఒకరి కోసం మరొకరు సాగించే ప్రయాణంలో రాత్రినిద్ర కోల్పోయి పడే లోతున గాయాలను ఈ కవితల్లో ఫీల్ అవటం అందరం సుభిక్ష ప్రపంచంలో ఈ ముఖచిత్రం ఈదేశానిది కాదని బంగారు తల్లి జీవితానికి అవతల ఏముందో కవిత్వ కాంతిలో చూపిన అద్భుత కవిత్వం శైలజామిత్రది... గొప్ప రచన చేసారు.

# తెలంగాణ బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## తెలంగాణ వైదిక బ్రాహ్మణ సంఘం నేతల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ బ్రాహ్మణుల సంక్షేమం కొరకు చట్టబద్ధమైన బ్రాహ్మణ కార్పొరేషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని తెలంగాణ వైదిక బ్రాహ్మణ సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మురుకుంట్ల రాజేశ్వర శర్మ, ప్రధాన కార్యదర్శి పుప్పల బాలసుబ్రమణ్యములు మాట్లాడారు.. గత ప్రభుత్వం తమ పట్ల వివక్షత చూపడంతో అనేక రంగాల్లో వెనకబాటు తనం కొనసాగిందని అన్నారు. ప్రభుత్వం బ్రాహ్మణ శాఖ పరంగా జన గణన చేపట్టి వైదిక బ్రాహ్మణులకు దామాషా ప్రకారం అన్ని రంగాల్లో న్యాయం చేయాలన్నారు. అర్చక పురోహితుల రక్షణ కోసం ధార్మిక పరిషత్ ఏర్పాటు, ధూప దీప నైవేద్య పథకాల ప్రక్షాళన ను చేయాలని చెప్పారు. కార్పొరేషన్ ఏర్పాటులో చైర్మన్ డైరెక్టర్ ను ఐఏఎస్, ఐపీఎస్ లను కాకుండా క్షేత్రస్థాయి బ్రాహ్మణ సంఘం నాయకులను నియమించాలని అన్నారు. బ్రాహ్మణులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు అట్రాసిటీ యాక్ట్ ను రూపొందించాలని కోరారు. విద్య ,వైద్యం పేద బ్రాహ్మణులకు ఉచితంగా అందించాలని అన్నారు. వృద్ధ బ్రాహ్మణులకు రూ. 6500 పింఛన్ సౌకర్యాన్ని కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సినిమాలలో బ్రాహ్మణులను కించపరిచే సన్నివేశాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మాత్యులకు ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు నారాయణ చక్రవర్తి శర్మ ,కోశాధికారి మాడ పాపయ్య శర్మ ,న్యాయ సలహాదారులు ఉప్పల అనిల్ కుమార్, మహిళా విభాగం నాయకురాలు అర్పిత , పి ఆర్ ఓ చిన్మయి శర్మ, సభ్యులు వెంకటరమణ శర్మ ,కాశీనాథ శర్మ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి హనుమాన్ భక్తులు విరాళం అందించడం అభినందనీయం : చంద్ర రెడ్డి



**రూ.35,500/- వంట సామగ్రి అందజేత..**

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం అభివృద్ధికి హనుమాన్ దీక్ష బూనిన స్వాములు తమ వంతు విరాళంగా రూ.35,500/- (ముప్పే ఐదు వేల ఐదు వందలు) లతో వంట సామగ్రి ని అందించడం అభినందనీయమని బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి , ఆలయ కమిటీ అధ్యక్షుడు పేర్ని ధర్మారావు అన్నారు . గత 41 రోజులుగా హనుమాన్ దీక్ష చేపట్టిన హనుమాన్ భక్త బృందం స్వాములు జూన్ 1న హనుమాన్ జయంతి సందర్భంగా దీక్ష విరమణ చేశారు . సుమారు 70 మంది హనుమాన్ భక్తులు నిత్యం పూజలు చేసుకునేందుకు ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను చేసి సహకరించిన సందర్భంగా ఆలయ అభివృద్ధిలో పాలుపంచుకునేందుకు స్వాము లందరూ కలిసి ఆలయానికి కావలసిన పలు వంట సామాగ్రిని శనివారం ఆలయ కమిటీ, బస్తీ కమిటీ సభ్యులకు అందజేశారు . ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ హనుమాన్ దీక్ష చేపట్టిన స్వాములు ప్రతి ఏడు మాల విరమణ అనంతరం ఆలయానికి కావలసిన సామాగ్రిని ఇతర వస్తువులను అందజేస్తూ ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారు అన్నారు. ప్రతి ఒక్కరికి శ్రీ సీతారామాంజనేయ స్వామి కరుణాకటాక్షాలు సిద్ధిస్తూ అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా వారు కోరారు. కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ గడ్డం రాజేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దొడ్ల రాంరెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్ , బస్తి ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్ , సభ్యులు దశరథ్ , తడకల రాజిరెడ్డి గురు స్వాములు కృష్ణారెడ్డి, మారుజోడు శంకర్, కుల్ల రాజు, మినుముల శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ చారి, ఎల్లకొండ జయకుమార్ గుప్త, మహేందర్, జగన్ మోహన్ రావ్, అజేయ్, శ్రీకాంత్, హరి, పుష్కన్ రెడ్డి, యాదగిరి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రామోజీరావు వ్యక్తి కాదు...
# శక్తిమంతమైన వ్యవస్థ.. గాలి బాలాజీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్, మీడియా దిగ్గజం రామోజీరావు స్వయంకృషితో కష్టపడి అనేక రంగాల్లో విజయం సాధించారని టీపీసీసీ కార్యదర్శి, పిసిసి కో ఆప్షన్ సభ్యులు గాలి బాలాజీ అన్నారు. ఈనాడు గ్రూప్స్ అధినేత పద్మవిభూషణ్ చెరుకూరి రామోజీరావు స్వర్గస్తులైన సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ తరపున కెపిహెచ్బి టెంపుల్ బస్టాండ్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలసి నివాళులర్పించారు. అనంతరం గాలి బాలాజీ మాట్లాడుతూ పారిశ్రామిక దిగ్గజం అనేక మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించి లక్షలాది మందికి పరోక్షంగా ప్రత్యక్షం గానీ ఉపాధి కల్పించిన దర్శనికుడు రామోజీరావు అని కొనియాడారు. ఆయన కీర్తికి మరణం లేదని అన్నారు. రామోజీరావు వ్యక్తి కాదు.. శక్తిమ%శీ%తమైన వ్యవస్థ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, అరవింద్ రెడ్డి, కె. రామారావు, ముఖ్దూమ్, రాజేష్ గౌడ్, అట్లూరి దీపక్, సంధ్య రాణి, పిడికిటి గోపాల్ చౌదరి, సాయి, నవీన్, బాలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

ఆదివారం
9 జూన్ 2024

# ఘనంగా శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 7, 26వ డివిజన్ పరిధి శనివారం శ్రీనివాస్ నగర్ లో శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ఛైర్మెన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి , డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్, రాఘవేంద్ర రావు, శ్రీదర్మశాస్త్ర అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు, బ్రహ్మశ్రీ ఏవీ ఉన్నిక్రిష్ణన్ నంబూద్రి మెల్సంతి, శ్రీనివాసనగర్ కాలనీ అయ్యప్ప దేవాలయ ప్రధాన అర్చకులు నాగార్జున ఆచార్యులు (లాలుస్వామి) ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీదర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ప్రథమ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ మహిమాన్విత దైవం అయ్యప్ప స్వామిని కొలవడం ద్వారా ఆపదలు తొలగుతాయని, శరణాంటూ వచ్చిన ప్రతీ ఒక్కరిని కాపాడే దైవం ఆ మణికంఠుడని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీదర్మశాస్త్ర అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు ఉంగరాలు శ్రీనివాస్, ఎన్.హరి బాబు, దీపక్, గురు స్వామి ఇంద్ర కుమార్ దేవ్ గ్రామ పెద్దలు కోలన్ లీడర్ నర్సింహా రెడ్డి దంపతులు, సాయిలు యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగారాయ ప్రసాద్, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు, నాయకులు డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు, యువ నాయకులు, భక్తులు స్థానికులు పాల్గొన్నారు.

## టి.జి.పి.ఎస్.సి. గ్రూప్- ప్రిలిమినరీ పరీక్షను జాగ్రత్తగా పారదర్శకంగా నిర్వహించాలి-జిల్లా అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.జి.పి.ఎస్.సి. గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను శాంతియుతంగా,పారదర్శకంగా పకడ్బందిగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టరు పాటిల్ హేమంత్ కేశవ్ అధికారులను ఆదేశించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లోని సరోజినినాయుడు వనీతా మహా విద్యాలయంలోని సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్స్, అబ్జర్వర్స్,రీజినల్ కో-ఆర్డినేటర్లు,జాయింట్ కస్టోడియన్‌లతో జూన్,9వ తేదిన నిర్వహించే టి.జి.పి.ఎస్.సి. గ్రూప్-1 ప్రిలిమినరి పరీక్ష నిర్వహపై రీజినల్ కో-ఆర్డినేటర్స్,జాయింట్ కస్టోడియన్స్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రిలిమినరీ పరీక్షను ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా ఎంతో జాగ్రత్తగా,పారదర్శకంగా,ఏలాంటి తప్పిదాలు లేకుండా నిర్వహించాలన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు పరీక్షకు సంబంధించిన మెటీరియల్ చెక్ లిస్ట్ ప్రకారం స్టాఫ్,ఇన్విజిలేటర్స్,స్క్రిబ్ఉ ఉన్నారా లేదా అని ముందే సరిచూసుకోవాలన్నారు. జూన్,9వ తేది ఉదయం 10.30 గంటలనుంచి మధ్యాహ్నం 1.00 గంటలవరకు నిర్వహించనున్న సందర్భంగా నిరంతరంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుమా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వాష్ రూమ్స్,టాయిలెట్స్‌ను పరిశుభ్రంగా ఉంచాలని, తాగునీరు,ప్రతి రూమ్ బయట



ఉంచాలని, ఫ్యాన్స్,లైట్లు,మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులనుంచి ఉదయం 9.30 గంటలనుంచి బయో మెట్రిక్‌ను తీసుకోవాలని, ఉదయం 10.25 నిమిషాలకు అభ్యర్థులకు క్వశ్చన్ పేపర్ ఇవ్వాలని,1030 గంటలకు పరీక్షను మొదలు పెట్టాలని, మధ్యాహ్నం 1.00 గంటలకు ఓ.ఎం.ఆర్. షీట్లు అభ్యర్థులనుంచి సేకరించాలన్నారు. ఈ సమావేశంలో గ్రూప్ వన్ పరీక్షల నోడల్ అధికారి,జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి,జాయింట్ కస్టోడియన్లు, రీజినల్ కో-ఆర్డినేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు,ఇంటెండెంట్లు,రీజినల్ కో-ఆర్డినేటర్లు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజును శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పలు కాలనీలలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరగా అయన సానుకూలంగా స్పందించారు.

## లిటిల్ విల్లే ప్రీమియం ప్లే స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి లోని శ్రీ హోమ్స్ నందు బొంకూరు పావని ఆధ్వర్యంలో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ విల్లే ప్లే స్కూల్ ను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ పిల్లలు విద్యాబోధనను ఇష్టంగా ప్రారంభించడంలో ప్రీస్కూల్ లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నిజాంపేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రంగారాయ ప్రసాద్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవారత్న వడ్లకొండ వెంకట్రావుకు సత్కారం



ముసీరాబాద్,మేజర్‌న్యూస్ : శ్రీశ్యామగాయత్రి సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు చిల్లా శివపార్వతి ఆధ్వర్యంలో సినీసంగీత విభావరి ని త్యాగరాయగానసభలో నిర్వహించారు.సేవారత్న వడ్లకొండ వెంకట్రావును ఆత్మీయంగా సత్కరించారు.గుదిబండ వెంకటరెడ్డి,చింతలపూడి త్రినాథరావు,వినోద్‌గౌడ్ అతిథులుగా పాల్గొన్నారు.ఠాగూర్,ఎం.పాండురంగ ప్రసాద్,కే.శ్రీనివాసమూర్తి, కళ్యాణ్ కోటంరాజు,డా.విజయ్‌కుమార్,చావలి కోదండరాం,దిలీప్‌రాజన్, మహేష్,మల్లెల వసుంధర,రాజ్యలక్ష్మిచేవూరి లక్ష్మి,మేఘన, పూజిత,స్నేహిత ,శ్రేయ,శ్రద్ధ,హర్షిణి.పావని పాటలను మధురంగా ఆలపించారు.

## బక్రీద్ పండుగలో దేశీ గోవుల రక్షణకోసం పోలీసు అధికారులు తగిన చొరవ తీసుకోవాలి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాబోవు బక్రీద్ పండుగను పురస్కరించుకుని ముందు జాగ్రత్త చర్యగా తగిన చొరవ తీసుకుని,దేశీ గోవులకు తగిన రక్షణ కల్పించాలంటూ లవ్ ఫర్ కౌ ఫౌండేషన్ చైర్మన్ జస్మత్ పటేల్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందంకల్సి హైదరాబాద్,సైబరాబాద్,రాచకొండ పోలీస్ కమీషనర్లనుకల్సి ప్రత్యేకంగా గోమాత జ్ఞాపికను అందజేసి,వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు పోలీస్ కమీషనరేట్ల పరిధిలో పోలీసులు చెక్‌పోస్టును ఏర్పాటు చేసినప్పటికి, 20 రోజులముందే పాత నగరంలో శివారు ప్రాంతాల్లో దేశీ ఏద్దులు,దూడలను తీసుకువచ్చి,నిల్వ ఉంచారని,ఈ గోవులను బక్రీద్ పండుగ రోజున అతి దారుణంగా వధిస్తారని వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి,సైబరాబాద్ కమీషనర్ అవినాష్ మహంతి,డా. తరుణ్ జోషిలను కల్సిన వారిలో జస్మత్ పటేల్, వి.హెచ్.పి. నేత రామారావు, జి. రమేష్, ఎం. పండరినాథ్, కోటి శ్రీధర్, బాలకృష్ణ గురుస్వామిలు ఉన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాం : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నేరవేర్చేందుకు సీఎం రేవంతడ్డి కృతనిశ్చయంతో ఉన్నారని, సీఎం రేవంతడ్డి ప్రభుత్వంలో నిరుపేదలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతారని కొలన్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని వివిధ డివిజన్ల ప్రజలు కలిసి వారి సమస్యలను తెలియజేయడం జరిగింది. దానికి సానుకూలంగా స్పందించిన కొలన్ శ్రీనివాస్ రెడ్డి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులతో పాటు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారంతోపాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని కొలన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## నామినేటెడ్ పోస్టుకోసం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు బయోడేటాను అందజేసిన జె. బందూలాల్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.పి.సి.సి. కార్యదర్శి జమలాల్‌పూర్ బందూలాల్ గాంధీ భవన్‌లో టి.పి.సి.సి. వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌ను మర్యాద పూర్వకంగాకల్సి త్వరలో కేటాయించే నామినేటెడ్ పోస్టులో తనకు తగిన అవకాశం కల్పించాలంటూ తన బయోడేటాను అందజేశారు. తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ తనవంతు పార్టీకి సేవలు అందించానని,తన పేరును నామినేటెడ్ పోస్టు కేటాలో పరిశీలించి,తనకు తగిన న్యాయం చేకూర్చాలని ఆయన కోరారు. బి.సి. డి.కి చెందిన తనకు,త్వరలో ప్రకటించే నామినేటెడ్ పోస్టుల్లో ఏదైన పోస్టును కేటాయించేందుకు తగిన చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

# ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్లలో ప్రభుత్వ యాజమాన్య టీచర్లకు అన్యాయం చేయకండి

## ప్రభుత్వ టీచర్ల సంఘం ( జి టి ఏ) రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్ విజ్ఞప్తి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జిల్లా పరిషత్ యాజమాన్యంలో జోన్ 2 లో ఇటీవల ఉద్యోగం విరమణ పొందిన ప్రధానోపాధ్యాయుల ఖాళీల భర్తీలో 2023 షెడ్యూల్ ను అనుసరిస్తున్న విద్యాశాఖ ,ప్రభుత్వ యాజమాన్యంలో ప్రమోషన్లకు కూడా అదే షెడ్యూల్ ను వర్తింప చేయాలని ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం ( జి టి ఏ) రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్ విద్యాశాఖను కోరారు. శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో... విద్యా శాఖలో 2023 షెడ్యూల్ ప్రకారమే ప్రమోషన్లు, బదిలీలు జరువుతున్నట్లుగా అధికారులు తెలువుతున్నారు. అదే నిజమైతే ఆనాటి ఖాళీల ప్రకారమే ప్రమోషన్స్ ,బదిలీలు జరిగి సీనియారిటి జాబితా కూడా ఆ షెడ్యూల్ ప్రకారమే ఉండాలన్నారు. ఇటీవల జోన్ 2 లో జిల్లా పరిషత్ యాజమాన్యంలో ఈ మధ్యకాలంలో ఉద్యోగ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయుల ఖాళీల భర్తీ లో కూడా ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్లను పాత షెడ్యూల్లోనే చూవుతున్నారు. కానీ ప్రభుత్వ యాజమాన్యంలో మాత్రం ఇటీవల పదవీ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయులను ఈ షెడ్యూల్లో చూపకపోవడం బాధాకరమని అన్నారు. ఈ వ్యత్యాసం పై అధికారులను ప్రశ్నిస్తే.... ప్రభుత్వ యాజమాన్యంలో ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్స్ షెడ్యూల్ అయిపోయిందని సమాధానం ఇస్తున్నారని తెలిపారు. కావున దయచేసి జడ్పీ యాజమాన్య ప్రకారమే ప్రభుత్వ యాజమాన్యంలో ఉద్యోగ విరమణ పొందిన హెడ్మాస్టర్ల ఖాళీలను కూడా 2023 షెడ్యూల్ లోనే ప్రకటించాలని కోరారు. దీని ప్రకారమే ప్రభుత్వ యాజమాన్యంలోని స్కూల్ అసిస్టెంట్లకు జోన్ 1, జోన్ 2 లలో ప్రమోషన్స్ ఇవ్వాలని విద్యాశాఖకు కాసం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# రామోజీరావుకు ఘనంగా నివాళులర్పించిన ప్రెస్ క్లబ్ పాత్రికేయులు

హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ వద్ద టియూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేశపాక స్వామి ఆధ్వర్యంలో శనివారం ఈనాడు సంస్థల చైర్మన్ రామోజీరావుకు ప్రెస్ క్లబ్ పాత్రికేయ బృందం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రిక రంగంలో రామోజీరావు లేని లోటు తీర్చలేనిదని అన్నారు. ఎంతోమంది నిరుద్యోగులను జర్నలిస్టులుగా తీర్చి దిద్దిన ఘనత ఆయనకు దక్కుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టి యూడబ్ల్యూజే ప్రతినిధులు బి.సత్యం, కొండా రాంబాబు, డీఎస్.సుభాష్ కృష్ణ, టి.వెంకటేశ్, నవీన్, తేలుకంటి గణేష్, కామారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే నేత లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు 1982 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గవర్నమెంట్ హై స్కూల్ సోమాజిగూడ 1982 ఎస్.ఎస్.సీ బ్యాచ్ పూర్వ విద్యార్థిని విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం బేగంపేట్ టూరిజం ప్లాజాలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు శనివారం బషీర్ బాగ్ లో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ... 42 సంవత్సరాల సుదీర్ఘకాలం తర్వాత తాము కలుసుకుని జూన్ 9వ తేదీన బేగంపేట టూరిజం ప్లాజాలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఉదయం 10.30 నుండి రాత్ర 5 గంటల వరకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్దాస్ అజ్మీరా, బాషా, కిషన్, రాధా కృష్ణ, గోపాల్, దయానంద్, సత్య నారాయణ గౌడ్, స్వామి నాథం, వినోద్, శకుంతల, రేవతి, స్వప్న, భాగ్య, ముత్యం, పద్మశ్రీ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల బదిలీల్లో సంఘాల నేతల ప్రమేయం లేకుండా చూడాలి

## డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ అండ్ హాస్పిటల్స్ టీచింగ్ డాక్టర్స్ జేఏసీ విజ్ఞప్తి

హిమాయత్ నగర్ మేజర్ న్యూస్ : వైద్య ఆరోగ్య శాఖలో చేపట్టనున్న వైద్యుల బదిలీల ప్రక్రియను పారదర్శకంగా జరిగెలా చర్యలు చేపట్టాలని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ అండ్ హాస్పిటల్స్ టీచింగ్ డాక్టర్స్ జేఏసీ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 33 జిల్లాల మెడికల్ కాలేజస్ నుండి వైద్యుల బృందం కోటిలోని డిఎంఈ ఎదుట.. బదిలీల్లో వైద్య సంఘాలు నేతల ప్రమేయం లేకుండా పారదర్శకంగా చేపట్టాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జేఏసీ చైర్మన్ డాక్టర్ శేఖర్, ప్రతినిధులు డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ బాబురావు, డాక్టర్ మనీష్ ,డాక్టర్ కవిత తదితరులు మీడియాతో మాట్లాడారు.. ఉస్మానియా, గాంధీ ఆసుపత్రుల్లో తిష్ట వేసిన వైద్యులకు స్థానచలనం కల్పించాలని కోరారు. గత రెండేళ్లకు మించి ఒకే చోట గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న వైద్యులకు స్థాన చలనం కల్పించాలని తెలిపారు. సాధారణ బదిలీలకు సంబంధించి పటిష్టమైన గైడ్లైన్ రూపొందించిన తర్వాత బదిలీల ప్రక్రియ సజావుగా జరపాలని అన్నారు. త్వరలో జరగనున్న వైద్యుల ప్రమోషన్లను బదిలీల అనంతరం మాత్రమే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కొంతమంది వైద్య నేతలు సంఘాల ముసుగులో ఒకే చోట పదేండ్లుగా పని చేస్తున్న వారి పై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. వీరు వైద్య శాఖ మంత్రి, ఇతర అధికారులకు తప్పుడు సమాచారం ఇస్తూ వారిని



తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. ఈ నేతలు గ్రామీణ వైద్యులను ఉస్మానియా ,గాంధీ ఆసుపత్రులకు రాకుండా అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ప్రస్తుత ప్రభుత్వం చేయకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బదిలీలను సజావుగా జరపాలని కోరారు. ఇప్పటికే ఈ సమస్యలను ఇన్చార్జి డిఎంఈ డాక్టర్ వాణి ,వైద్య ఆరోగ్య కార్యదర్శిల దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కనుక బదిలీలను కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాంబశివారెడ్డి ,డాక్టర్ సూర్యనారాయణ ,డాక్టర్ అజం ,డాక్టర్ జగతి, డాక్టర్ బెంజిమెన్, డాక్టర్ ముసాఖాన్, డాక్టర్ అమరావతి, డాక్టర్ కవిత ,డాక్టర్ హేమలత, డాక్టర్ అరుణ, డాక్టర్ శకుంతల తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణపాత్రలో ప్రేక్షకులను అలరించిన సాయిలక్ష్మి చాగంటి



ముషీరాబాద్,మేజర్న్యూస్ ః ప్రముఖ హార్మోనియం విద్వాంసుడు, సంగీత గురువు డా.నామా చంద్రబాబు నాయుడు జన్మదినవేడుకలు ఘనంగా జరిగాయి. వికాస్పరిషత్ లోశ్రీకృష్ణరాయబారం పౌరాణిక సంస్థ లో పలు అంశాలను ప్రదర్శించారు.శ్రీకృష్ణపాత్రలో నంది,బళ్లారి రాఘవ అవార్డుల గ్రహీత సాయిలక్ష్మి తన నటనతో ,హావభావాలతో ,రాగాలాపనతో ఆద్యంతం అలరించారు.ఈ నాటకంలో పుచ్చసాంబశివ రెడ్డి, ఏ.రామాంజనేయులు,, రమణ,,మల్లాది రమణ,మనిపాల్రెడ్డి, ,శ్రీనివాసాచార్యులు, రామ్మోహన్రావు, లింగమయ్య, తమ అభిమనయంతో తమప్రతిభను చాటారు.అనంతరం నామా చంద్రబాబు నాయుడు ను ఆత్మీయుల నడుమ నటీనటులు ఘనగా సత్కరించారు.

# అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించిన మార్గదర్శి రామోజీ రావు : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, స్వయంకృషితో అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన రామోజీరావు జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. మీడియా మొఘల్ రామోజీ ఫిలిం సిటీ అధినేత ప్రముఖ వ్యాపారవేత్త సినీ నిర్మాత రామోజీరావు మృతి పట్ల ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఫిలిం సిటీ లోని రామోజీరావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించిన మార్గదర్శి రామోజీ రావు అని అన్నారు.తెలుగు జాతి ఉన్నంతవరకు రామోజీరావు పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని రమేష్ కొనియాడారు.

# అక్షర యోధుడు, తెలుగు వెలుగు రామోజీరావు

## సూర్య, చంద్రులున్నంత కాలం రామోజీరావు చిరస్మరణీయుడు

## సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్



నల్లకుంట, మేజర్ న్యూస్: మాతృభాష, ప్రజాస్వామ్యం పరిరక్షణకు అలుపె రుగని పోరాటం చేసిన అక్షర యోధుడు, తెలుగు వెలుగు రామోజీరావు అని సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ కిర్తించారు.రామోజీరావు మృతి మీడియా రంగానికి తీరని లోటని నర్సింగ్ రావు పటేల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలుగు పత్రిక రంగానికి ఎనలేని సేవలందించి తెలుగు వారి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న రామోజీరావు చిరస్మర ణీయుడని నర్సింగ్ రావు పటేల్ కొనియాడారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరా లని భగవంతుడిని ప్రార్థించారు. రామోజీరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూ తిని తెలియజే శారు.సూర్య, చంద్రులున్నంత కాలం ఆయన ఆశయాలు కొనసా గుతునే ఉంటాయని సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ ఆకాంక్షిం చారు.

# 'శివనిందిని'కి అభినందన



ఇంటర్నేషినల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్,నేషనల్ కాన్ఫరెన్స్ సికింద్రాబాద్ వైఎంసీఏలో ఘనంగా జరిగింది.రిటైర్డ్ జస్టిస్ బి.చంద్రకుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఫెడరేషన్ చైర్మెన్ కొంగర్ అనిల్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.న్యాయశాస్త్రవిద్యార్థిని ,యువ లాయర్ బొడ్డు శివనందిని ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు,. జస్టిస్ చంద్రకుమార్ యువలాయర్ శివనందిని ని అభినందించారు.మానవ హక్కులపై అతిథులు చేసిన ప్రసంగాలు స్ఫూర్తివంతంగా సాగాయి. **–ముషీరాబాద్,మేజర్న్యూస్**



కాప్రా,మేజర్ న్యూస్..అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన ఈనాడు సంస్థల అధినేత రామోజీ రావు పార్థివ దేహానికి శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు.

## నెలకొన్న సమస్యలు అభివృద్ధి పనులపై

# జోనల్ కమిషనర్‌తో చర్చించిన ఎమ్మెల్యే గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని వివేకానంద నగర్, ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్, కూకట్ పల్లి (పార్ట్) డివిజన్ల లో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఐ.ఏ.ఎస్ ని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ ,కార్పొరేటర్ శ ఉప్పలపాటి శ్రీకాంత్ తో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మర్యాదపూర్వం కలిసి అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల లో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులు, పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని అన్నారు. వర్షాకాలంను దృష్టిలో పెటుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు ., వర్షాకాలంలో గల ఎదురయ్యే సమస్యల పట్ల పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యేలా అధికారులకు అదేశాలు ఇవ్వాలని కోరారు. మాన్ సూన్ సిబ్బందిని అప్రమత్తంగా ఉండేలా చూడలని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా చెరువుల సుందరికరణ, పార్క్ లు అభివృద్ధి చేపట్టాలని, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, అభివృద్ధి విషయంలో ఎక్కడ రాజి పడకూడదు అని అన్నారు. అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.దీని పై జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఐ.ఏ.ఎస్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## అభివృద్ధి పనులను కొనసాగించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎలక్షన్ కోడ్ కారణంగా హిమాయత్ నగర్ డివిజన్లో ఆగిపోయిన అభివృఎద్ధి పనులను కొనసాగించాలని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. శనివారం డివిజన్లోని పలుబస్తీల్లో ఆగిపోయిన అభివృఎద్ధి పనులను పరిశీలించారు.. ఈ మేరకు విటల్వాడి బస్తీలో ఎన్నికల కోడ్ కారణంగా ఆగిపోయిన డ్రైనేజీ మరియు వాటర్ లైన్ పనులను అధికారులతో కలిసి పర్యటించారు. త్వరగా పనులను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా డివిజన్లో సైతం కొత్త పనులను, ప్రజల అవసరాలను గుర్తించాలని చెప్పారు. ప్రజాక్షేమమే అధికారులు, ప్రజాప్రతినిధి మొదటి లక్ష్యం కావాలని అన్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో డ్రైనేజ్, నాలాలు, విద్యుత్, పనుల పై ప్రత్యేక దృఎష్టి పెట్టాలని తెలిపారు. మాన్సూన్ వెహికల్, డి ఆర్ ఎఫ్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. ప్రతిరోజు జిహెచ్ఎంసి, జలమండలి, సీవరేజ్ సిబ్బంది డివిజన్లోని బస్తీలను పరిశీలిస్తూ పెండింగ్ పనుల పై ప్రత్యేక దృఎష్టి పెట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు నవీన్ ,సత్యనారాయణ లాల్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు భౌతిక ఖాయాన్ని సందర్శించి నివాళులర్పించిన మధుయాష్కి గౌడ్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃరామోజీ గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మరణం పట్ల టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. శనివారం సాయంత్రం రామోజీ ఫిలిం సిటీకి వెళ్లిన మధు యాష్కి గౌడ్ రామోజీరావు భౌతిక ఖాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామోజీరావు మరణ వార్త తనకు దిగ్భ్రాంతిని కలిగించిందన్నారు. ప్రపంచంలోని ప్రఖ్యాత యూనవర్శిటీలకు ధీటుగా రామోజీ ఫిలం సిటీని నిర్మించడం ద్వారా భారత దేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి రామోజీరావు అన్నారు. తన జీవితంలో అనేక ఒత్తిడిలను, ఎన్నో ఆటు పోట్లను చూశారని, కానీ ఏనాడు ఎవరికి తలొగ్గకుండా లక్ష్యం వైపు ముందుకెళ్లారన్నారు. పత్రికా, మీడియా రంగంతో పాటు సినీ, వ్యాపార రంగాలలో ఆయనలేని లోటు పూడ్చలేనిదని ఈ సందర్భంగా మధు యాష్కి పేర్కొన్నారు. యాష్కితో పాటు నివాళులర్పించిన వారిలో వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుట్ల నర్సింహ్మాయాదవ్, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు మకటం సదాశివుడు ఉన్నారు.

## ప్రజా సంక్షేమం కొరకై నిత్యం కృషి

### ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృఎషి చేస్తానని, ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలకు అనుగుణంగా సమస్యలను పరిష్కరిస్తూ, మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు శాయశక్తుల కృఎషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందని కలిసి కాలనీలలో నూతనంగా చేపట్టవలసిన అభివృఎద్ధి పనులపై పలు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో చేపట్టిన అభివృఎద్ధికి కొనసాగింపుగా రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృఎద్ధి చేస్తానన్నారు.

## ఆల్వాల్ డివిజన్ బండ బస్తీ సమస్యలను అడిగి తెలుసుకున్న కార్పొరేటర్



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ 134 ఆల్వాల్ డివిజన్ బండబష్టి లో కార్పొరేటర్ చింతల విజయం శాంతి శ్రీనివాస్ రెడ్డి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా బస్తి వాసులు వారు ఎదురుకుంటున్న సమస్యలను ఆమె కు తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ అస్తవస్తంగా ఉన్నదని, త్రాగునిటీ సమస్యకూడా ఉందని తెలిపారు. స్పందించిన కార్పొరేటర్ సమస్యలను గమనించామని, సమస్యల ను పరిష్కరించేందుకు మెట్రో వాటర్ లైన్, జి హెచ్ ఎమ్ సి., అధికారులకు తెలిపి, అందరి సహకారంతో వీలైనంత తొందరగా సమస్యలను పరిష్కరిస్తామని, డివిజన్ ను అన్ని విధాల అభివృఎద్ధి పరచి చూపుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి. ఆర్. ఎస్. నాయకులు మల్లేష్ గౌడ్, అరుణ్ కుమార్, బస్తీ వాసులు భిక్షపతి, జయంతి, విజయలక్ష్మి, శోభా, లలిత, శ్రీలత, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## మానవతా దృక్పథంతో సేవా ఎంతో ఆనందం కార్పొరేటర్ శ్రావణ్ కుమార్

- సహృదయ మానవతా మాధవ్ ట్రస్ట్ కు కార్పొరేటర్ శంకుస్థాపన
- అనాధ వృద్ధ వికలాంగులకు సేవ చేయడం గొప్పకార్యం



మల్కాజిగిరి : మానవతా దృఎక్పథంతో సేవ చేయాలనే సంకల్పం బృఎహత్తరమైన విషయమని మల్కాజ్గిరి డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ అన్నారు. మల్కాజిగిరి డివిజన్ ఓల్డ్ పి ఎస్ చౌరస్తా న్యూ విద్యానగర్ కాలనీ లో నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి సహృఎదయ మానవతా మాధవ్ ట్రస్ట్ ప్రైవేట్ భవన నిర్మాణానికి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ స్థానిక ఆర్యవైశ్య సంఘ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధలు వృఎద్ధులు వికలాంగుల చేయూత కోసం తన సొంత నిధులతో ఏర్పాటు చేస్తున్న ఈ భవన నిర్మాణానికి తాను తన వంతు సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ధనం ఉండి కూడా సేవ చేయలేని ఈ రోజుల్లో అనాధలు వృఎద్ధులు వికలాంగులు పేదవారి చేయూత కోసం తానున్నానంటూ ముందుకు వచ్చి ఈ కార్యాన్ని చేసేందుకు ముందుకు వచ్చిన మల్కాజిగిరి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అశోక్ గుప్తాను ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి గొప్ప కార్యక్రమానికి తమ చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు త్వరితగతిన భవన నిర్మాణం పూర్తయి పేద వృఎద్ధ వికలాంగులకు అందుబాటులోకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృఎష్ణ ప్రభు గుప్తా, శంకర్ ,బాల్ రాజ్, మధు, వెంకటేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
సికింద్రాబాద్,కంటోన్మెంట్,
ఉప్పల్ జోన్
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్‌ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# నేషనల్ మార్ట్- ఇండియా కా హైపర్ మార్ట్ ఏడో స్టోర్ మెహిదీపట్నంలో ప్రారంభం



హైదరాబాద్,మేజర్ న్యూస్ : విశాలమైన షాపింగ్ ఏరియా,విశాలమైన పార్కింగ్ స్థలంతో మెహిదీపట్నం ప్రాంతవినియోగదారులకు సేవలం దించడానికి నేషనల్ మార్ట్ వారి సరికొత్త స్టోర్ ఇండియా కా హైపర్ మార్ట్ శనివారం ప్రారంభమైంది. మెహిదీపట్నంలోని నేషనల్ మార్ట్ కిరాణా, స్టేషనరీ, హోమ్, కిచెన్ అప్లయెన్సెస్, కుక్ వేర్, పాదరక్షలు, పురుషులు, మహిళలు, పిల్లల కోసం దుస్తులు ఇంకా మరెన్నో ఉత్పత్తులను సరసమైన ధరలకు ఒకే చోట అందిస్తుంది. ఈ స్టోర్ ను (ఏఐఎంఐఎం) అధ్యక్షుడు, లోక్సభ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాంత రిటైల్ వ్యాపారాల్లో ఒక ముఖ్యమైన మైలురాయి, అద్భుత మైన, ఉత్సాహభరితమైన ప్రారంభోత్సవ కార్య క్రమం మెహిదీపట్నం వాసులకు షాపింగ్ సౌలభ్యంలో ఒక సరికొత్త శకాన్ని తెస్తుంది. అందు బాటు ధరల్లో వివిధ రకాల ఉత్పత్తులతో ప్రజలకు సేవలందించాలన్న నేషనల్ మార్ట్ అంకితభావానికి నిదర్శనం అన్నారు. నేషనల్ మార్ట్ లో, తక్కువ ఖర్చుల వాగ్దానం కేవలం మాట కాదు.. అంతకంటే చాలా ఎక్కువ; ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావడానికి ఇది అంకితం. రోజువారీ తక్కువ ధరలు, క్రమం తప్పకుండా

## నిత్యావసరాల నుంచి దుస్తుల వరకు అన్నిరకాల వస్తువుల ఒకేచోట సిద్ధం

డిస్కౌంట్లతో, వ్యాపారం ప్రతి షాపింగ్ అనుభవాన్ని మరింత ఆనందదాయకంగా మార్చడానికి ప్రయత్నిస్తుంది, ఉత్పత్తులను మాత్రమే కాకుండా సమాజానికి వాస్తవమైన పొదుపును అందిస్తుందనీ తెలిపారు.వినియోగదారులకు మరింత సౌలభ్యం ఉండే వాతావరణాన్ని అందించడం ద్వారా షాపింగ్ అనుభవాన్ని పునరుద్ధరించాలని నేషనల్ మార్ట్ లక్ష్యంగా పెట్టుకుంది, ఎలాంటి ఇబ్బంది లేని షాపింగ్ ఇక్కడ మాత్రమే లభిస్తుంది అని తెలిపారు.మెహిదీపట్నం స్టోర్ ప్రారంభం సందర్భంగా నేషనల్ మార్ట్ వ్యవస్థాపకుడు యశ్ అగర్వాల్ మాట్లాడుతూ, నాణ్యత, చౌకగా ఉండే బ్రాండ్ మిశ్రమాన్ని మెహిదీపట్నానికి తీసుకు రావడం ఎంతో సంతోషంగా ఉంది. మా లక్ష్యం ఉత్పత్తులను విక్రయించడం మాత్రమే కాదు, మా వినియోగదారుల విభిన్న అవసరాలను తీర్చే నిరంతర షాపింగ్ అనుభవాల ద్వారా జీవితాలను సుసంపన్నం చేయడం. మా కొత్త స్టోర్ తో, మేము కేవలం ఉత్పత్తుల కంటే ఎక్కువ – నిజమైన విలువ, సౌలభ్యాన్ని అందిస్తూ సమాజంలో ఒక ముఖ్యమైన భాగంగా మారాలని ఆశిస్తున్నామని చెప్పారు.

# అయోధ్యలో నిర్వహించిన భాగ్వ ర్యాలీలో పాల్గొన్న బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జేష్ట అమావాస్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం అయోధ్యలో బజరంగ్ సేనా జాతీయ టీమ్ ఆధ్వర్యంలో భాగ్వా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు భాగేంద్ర వ్యాస్ శాస్త్రి,జాతీయ ప్రధాన కార్యదర్శి ఆశోక్ శర్మ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు,రజనీ,దీపా షా, సూర్య శుక్లా, వై.శ్రీనివాస్,సునీల్ అగర్వాల్,రామేశ్వర్ మిశ్రా, రాజరామ్, దయానంద్‌రెడ్డి,నరేష్ చందులు పాల్గొని అయోధ్యలోగల శ్రీరామ మందిరంలో శ్రీబాలరాముడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# నామినేటెడ్ పోస్టుకోసం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు బయోడేటాను అందజేసిన జె. బందూలాల్



సిటీబ్యూరో, మేజర్‌న్యూస్ః టి.పి.సి.సి. కార్యదర్శి జమలాల్ పూర్ బందూలాల్ గురువారం గాంధీ భవన్‌లో టి.పి.సి.సి. వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్‌ను మర్యాద పూర్వ కంగాకల్సి త్వరలో కేటాయించే నామినేటెడ్ పోస్టులో తనకు తగిన అవకాశం కల్పించాలంటూ తన బయోడేటాను అందజేశారు. తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ తనవంతు పార్టీకి సేవలు అందించానని,తన పేరును నామినేటెడ్ పోస్టు కేటాలో పరిశీలించి,తనకు తగిన న్యాయం చేకూర్చాలని ఆయన కోరారు. బి.సి. డి.కి చెందిన తనకు,త్వరలో ప్రకటించే నామినేటెడ్ పోస్టుల్లో ఏదైన పోస్టును కేటాయించేందుకు తగిన చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

# కొండాపూర్ షోరూమ్‌ను పునః ప్రారంభించిన మలబార్ గోల్డ్ , డైమండ్స్

హైదరాబాద్ మేజర్ న్యూస్ , ప్రముఖ అంతర్జాతీయ ఆభరణాల వ్యాపార సంస్థ అయిన మలబార్ గోల్డ్ డైమండ్స్ కొండాపూర్లో కొత్త ప్రాంతానికి మార్చబడిన తమ షోరూమును, పునః ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ వేడుకను మిస్ పూనమ్ కౌర్ గారు. ఇండియన్ యాక్లెస్ మరియు యోగేష్ ముద్రాస్ గారు, మేనేజింగ్ డైరెక్టర్ రిబ్బన్ కత్తిరించి నిర్వహించగా, గౌరవ అతిథులు, వినియోగదారులు, శ్రేయోభిలాషులు మరియు మలబార్ గోల్డ్ ,డైమండ్స్ మేనేజ్ మెంట్ బృఎంద సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఫార్చ్యూన్ సైబర్, కొండాపూర్, హైదరాబాద్ ఈ షోరూము మార్చబడింది. మరింత విశాలమైన ప్రదేశంలో తీర్చిదిద్దిన ఈ షోరూములో విలాసవంతమైన వాతావరణంలో, అద్భుతమైన ఆభరణాల సేకరణలు అందుబాటు ధరల్లో లభిస్తాయి. ప్రారంభోత్సవ ఆఫర్లో భాగంగా, బంగారు ఆభరణాల కొనుగోలుపై వెండి నాణేలను ఉచితంగా అందిస్తుంది. ఈ ఆఫర్ జూన్ 8 నుండి 23వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది (నియమ నిబంధనలు వర్తిస్తాయి). కొండాపూర్ షోరూము పునఃప్రారంభం సందర్భంగా మలబార్ గ్రూప్ ఛైర్మన్ ఎం.పి. అహమ్మద్ తన ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుక గురించి మాట్లాడుతూ' 'కొండాపూర్ షోరూమును పునఃప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది. కఫమధ సంతృఎప్తి అనేది మా విజయానికి మూలస్తంభంగా మేము భావిస్తాము, మరియు కస్టమర్ల అభిరుచులకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చి వారి సంతృఎప్తి కోసం అపారమైన కృఎషి చేస్తున్నాము కొండాపూర్ షోరూం యొక్క అంతర్జాతీయ స్థాయి షాపింగ్ వాతావరణం కల్పించడం, వినియోగదారులకు విస్తృఎతమైన ఆభరణాల సేకరణలు అందించడం, తదితర విషయాల్లో మేము అంకితభావంతో పని చేస్తాము అన్నారు.మలబార్ గోల్డ్ డైమండ్స్ తను వినియోగదారులకు ప్రత్యేకంగా మలబార్ ప్రామినులను అందిస్తోంది. మలబార్ గోల్డ్ డైమండ్స్ అద్భుతంగా రూపొందించిన ప్రత్యేకమైన బ్రైడల్ కలెక్షన్లతో, కస్టమర్లు తమ వివాహ వేడుకలను ఎప్పటికీ మరచిపోలేని విధంగా



మార్చుకుంటారు. అలాగే, వెడ్డింగ్ అడ్వాన్స్ ప్లాన్' ద్వారా కస్టమర్లు కనీసం 10 శాతం ముందుగా చెల్లించడం ద్వారా. తమకు కావలసిన బంగారాన్ని ముందుగానే బు బుక్ చేసుకొనే అవకాశాన్ని కల్పిస్తుంది. శాన్ని కల్పిస్తుంది. ఆభరణాలు కొనుగోలు చేసే సమయంలో ఉన్న ధర, లేదా కస్టమర్లు బుక్ చేసిన రోజు ధర, ఈ రెండింటిలో ఏది తక్కువైతే అదే ధరను చెల్లించి ఆభరణాలను పొందవచ్చు. అంతే కాకుండా, పాత బంగారం మార్పిడిపై 100 శాతం విలువను సైతం మలబార్ అందిస్తుంది. దీని ద్వారా, తమ వద్ద ఉన్న ఆభరణాల కలెక్షన్లను అఫ్రై గోల్డ్ , డైమండ్స్, భారతదేశంలోని కేరళ రాష్ట్రంలో 1993 సంవత్సరంలో స్థాపించబడిన మలబార్ గోల్డ్ డైమండ్స్ 13 దేశాల్లో 3506 పైగా షోరూములతో, 14 హెూల్సేల్ యూనిట్లు, కార్యాలయాలు, డిజైన్ కేంద్రాలు మరియు ఫ్యాక్టరీలతో భారతదేశం, ఆస్ట్రేలియా, కెనడా, యూకే, యూఎస్ఏ, మిడిల్ ఈస్ట్ మరియు ఫార్ ఈస్ట్ దేశాల్లో బలమైన రిటైల్ నెట్వర్క్ కలిగియుంది ప్రపంచవ్యాప్తంగా అతి పెద్ద జ్యువెలరీ రిటైలర్లలో, మలబార్ గోల్డ్ డైమండ్స్ 6వ స్థానంలో నిలిచింది.

# అసదుద్దీన్ ఓవైసీని సన్మానిస్తున్న నితిన్ శర్మ బృందం



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ ఎంపీగా గెలిచిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీని కబుతర్ ఖానాకు చెందిన నితిన్ శర్మ ఆయన బృఎందం ఘనంగా సన్మానించింది. వరుసగా హైద రాబాద్ పార్లమెంటులో విజ యాలను నమోదు చేసుకొంటున్న అసదుద్దీన్ ఓవైసీకి నితిన్ శర్మ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇలాంటి మరిన్ని విజయాలు అందుకొంటూ ముందుకెళ్లాల్సిన అవసరముందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అసదుద్దీన్ ఓవైసీని నితిన్ శర్మ బృఎందం ఘనంగా సన్మానించి ఓ జ్ఞాపకం అందజేశారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో సుమారు మూడు లక్షల పైగా మెజారిటీతో హైదరాబాద్ ఎంపీగా ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ గెలిచిన విషయం తెలిసిందే. అసదుద్దీన్ ను సన్మానించిన వారిలో నితిన్ శర్మతోపాటు గోపాల్. ద్వారక నావేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం : రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃప్రతి ఏటా జూన్,8వ తేదిన మృగశిర కార్తె సందర్భంగా బత్తిని కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపట్టే చేప ప్రసాదం పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని వసతి సౌకర్యాలు కల్పించామని రాష్ట్ర బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. శనివారం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌రావు, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిలతోకల్సి లాంఛనంగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ మృగశిరకార్తె సందర్భంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో బత్తిని కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గత 150 సంవత్సరాలుగా నిరంతరం అస్తమా,శ్వాస సంబంధిత వ్యాధిగ్రస్తులకు చేప ప్రసాదంను పంపిణీ చేస్తున్నారని ఆయన చెప్పారు. బత్తిని కుటుంబ సభ్యులు పంపిణీచేసే చేప మందు పట్ల ప్రజలకు పూర్తి విశ్వాసం ఉండడంవల్లనే, రాష్ట్రంతోపాటు దేశంలోని నలు మూలలనుంచియేగాక ,విదేశాలనుంచికూడ ఇక్కడికివచ్చి చేప ప్రసాదాన్ని వేసుకుంటున్నారని ఆయన తెలిపారు. చేప ప్రసాదంకోసం వచ్చే వారికోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సౌకర్యాలను కల్పించడం జరిగిందని,చేపలనుకూడ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచడం





జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్‌కుమార్ యాదవ్, మాజీ మంత్రి దానం నాగేందర్, ఏమ్మెల్సీ మహేష్‌కుమార్‌గౌడ్,రాష్ట్ర ఫిషరీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్,బత్తిని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జల మండలి తరపున తాగునీటి పాకెట్లను, బల్దియా తరపున పారిశుధ్య పరిశుభ్రత,మొబైల్ మరుగుదొడ్లు,పలు స్వచ్ఛంధ సంస్థలద్వారా టిఫిన్,పులిహోర ఆహార పొట్లాల పంపిణీ,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలాంటి తొక్కి సలాట సంఘటనలు చోటుచేసుకోకుండ ముందు జాగ్రత్త చర్యగా సెంట్రల్ జోన్ పోలీసులు, ఇతర పోలీసు విభాగాల సిబ్బంది, బేగంబజార్ పోలీసు అధికార సిబ్బంది పూర్తి బందోబస్తును ఏర్పాటు చేశారు.